నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

శుక్రవారం 13 అక్టోబర్ 2023
FRIDAY, OCTOBER 13, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES




కోటపల్లి పోలీస్ స్టేషన్

## రివాల్వర్ ఎత్తుకెళ్లి.. అత్తను కాల్చి..

- గుండ్లసింగారం ఘటనపై కోటపల్లి పోలీస్‌స్టేషన్‌లో డీసీపీ విచారణ
- కానిస్టేబుల్ ప్రసాద్‌పై చోరీ కేసు

2లో..



జైపూర్ : నగదును స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

## రూ. 43.70 లక్షలు పట్టివేత

- మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో పోలీసుల తనిఖీలు
- ఒక్క ఇందారం చెక్ పోస్టు వద్దే రూ. 39 లక్షలు

8లో..



చెన్నూర్‌లో నూతనంగా రూ 10కోట్లతో నిర్మించిన 50పడకల దవాఖాన భవనం

.. మధ్యపేజీలో

## ప్రగతికి కేరాఫ్ చెన్నూర్

### రూ. వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

- ఇటీవల పర్యటించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు
- మరిన్ని పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- సర్కారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలే మరోసారి విప్ సుమన్‌ను గెలిపిస్తాయంటున్న విశ్లేషకులు

**చెన్నూర్ ప్రగతికి** కేరాఫ్‌గా నిలుస్తున్నది. ఇప్పటికే వేలాది కోట్లతో అభివృద్ధి చెందగా, ఇటీవల పర్యటించిన మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మరిన్ని పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. నాడు సమైక్య పాలకుల పట్టింపులేని తనంతో అధ్వానంగా ఉన్న ఈ నియోజకవర్గం, నేడు స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు చొరవతో నంబర్‌వన్‌గా నిలుస్తున్నది. కాగా, ఎమ్మెల్యే, విప్ బాల్క సుమన్ చేపట్టిన కార్యక్రమాలే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని పలువురు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటుండగా, శ్రేణుల్లో జోష్ కనిపిస్తున్నది.

- చెన్నూర్, అక్టోబర్ 12



రాథోడ్ గణేశ్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జైనూర్‌లో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



మర్సుకోల సరస్వతికి టికెట్ ఇవ్వాలని వాంకిడిలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు



గాంధీభవన్ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన

## కాంగ్రెస్‌లో గడబిడ

### హస్తం పార్టీలో ముదురుతున్న టికెట్ల పంచాయితీ

- హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎదుటే ధర్నాలు..
- ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌లో బయటపడుతున్న లుకలుకలు
- వేరే వారికి టికెట్ ఇస్తే మద్దతిచ్చేది లేదని తేల్చి చెబుతున్న సొంత పార్టీ నేతలు

.. మధ్యపేజీలో

**కాంగ్రెస్ పార్టీలో** టికెట్ల గడబిడ మొదలైంది. నాకే టికెట్ ఇవ్వాలని ఒక వర్గం, ఎదుటి వర్గానికి టికెట్ ఇస్తే సహకరించేది లేదని మరోవర్గం.. ఇలా పంచాయితీకి దిగుతున్నాయి. ఏకంగా హైదరాబాద్‌లోని గాంధీభవన్ ఎదుట ధర్నాలకు దిగాయి. ఆదిలాబాద్ కాంగ్రెస్ టికెట్ కంది శ్రీనివాస్ రెడ్డికి ఇస్తే మేం మద్దతు తెలుపమని ప్రత్యర్థి వర్గం ఆందోళనలు నిర్వహించాయి. ఆసిఫాబాద్ టికెట్ శ్యాంనాయక్‌కు ఇస్తే సహకరించమని ఎదుటి వర్గం ఇలా ఆందోళనకు దిగాయి. మిగతా నియోజకవర్గాల్లో కూడా గొడవలు జరుగుతూనే ఉన్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకుపోతుంటే.. కాంగ్రెస్ పార్టీ మాత్రం వర్గపోరుతో కొట్టుమిట్టాడుతోంది. ప్రచారానికి సమయం తక్కువగా ఉండడంతో ఎవరికీ సహకరించాలో తెలియక ద్వితీయ శ్రేణి కార్యకర్తలు, నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఒకరికి సహకరిస్తే.. మరొకరి నుంచి ఇబ్బందులు తప్పవని అయోమయంలో ఉన్నారు.

- మంచిర్యాల, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ ప్రతినిధి)



జైనూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవ లక్ష్మి



కాగజ్‌నగర్‌లో కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పీ, కాంగ్రెస్ కార్యకర్తలు

.. మధ్యపేజీలో

## బీఆర్ఎస్ జోష్

### నిత్యం పల్లెల్లో పర్యటిస్తున్న అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప

- ఊరూరా అనూహ్య స్పందన
- కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు
- వచ్చే నెల 8న జిల్లాకు సీఎం కేసీఆర్
- బహిరంగ సభలను విజయవంతం చేసేందుకు సన్నద్ధం

**ఎన్నికల షెడ్యూల్** విడుదల కావడంతో బీఆర్ఎస్‌లో జోష్ కనిపిస్తోంది. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల అభ్యర్థులు కోవ లక్ష్మి, కోనేరు కోనప్ప నిత్యం పల్లెల్లో పర్యటిస్తూ తమదైన శైలిలో ప్రచారం చేస్తుండగా, ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. రోజు సమావేశాలు నిర్వహిస్తూ కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహం నింపుతుండగా, వారంతా సర్కారు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ పార్టీకి మరింత బలం తీసుకొస్తున్నారు. ఇక కాంగ్రెస్, బీజేపీలు ఇంకా టికెట్‌ల కోసమే కొట్లాడుకుంటుండగా, అయోమయంలో ఉన్నా ఆయా పార్టీల నేతలు గులాబీ గూటికి చేరుకుంటుండడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటున్నది.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ)